మన మాట వార్త

PRGI NO. TGTEL/26/A8779

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 17 సంచిక 197

బుధవారం | 18 నవంబర్ | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

హైదరాబాద్లో మరోసారి భూముల మెగా వేలం



ఐపీఎల్ నుంచి ఆటగాడిగా తప్పుకున్న ధోనీ

2027 ఐపీఎల్ నుంచి సీఎస్కే మెంటార్గా ధోనీ

సీఎస్కేకు ఐదు ట్రోఫీలు అందించిన ధోనీ





కబ్జా కోరల్లో కోట్ల విలువైన సర్కారు భూమి!


- పేదోడి గుడిసెపై జేసీబీ ప్రతాపం బడా సంస్థల నిర్మాణాలకు రాచబాట!
- గాజులరామారంలో 2,000 గజాల ప్రభుత్వ స్థలం కబ్జాపై తీవ్ర ఆరోపణలు
- డబుల్ బెడ్రూమ్, రాజీవ్ స్వగృహ భూములకూ తప్పని ఆక్రమణల ముప్పు
- ఫిర్యాదులు బుట్టదాఖలు..
- కలెక్టర్ తక్షణమే స్పందించి సమగ్ర సర్వే జరిపించాలని డిమాండ్

ఆక్సిజన్ పెరల్ ఆక్రమణల పర్వం?.. చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం!

ప్రభుత్వ భూములపై ఆక్సిజన్ పెరల్ ఆక్రమణల పర్వం? అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారా? పేదోడి గుడిసెపై జేసీబీ ప్రతాపం.. సంస్థల నిర్మాణాలపై రెవెన్యూ శాఖకు ఎందుకీ వణుకు?2,000 గజాల ప్రభుత్వ భూమిపై ఆక్రమణ ఆరోపణలు.. రెవెన్యూ అధికారుల కళ్లు మూసుకుపోయాయా? లేక తెరవనివ్వడం లేదా?ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే తహసీల్దార్ కార్యాలయం ఏం చేస్తోంది? ఫిర్యాదులు పైళ్లకే పరిమితమా? రాజకీయ పలుకుబడి ముందు ప్రభుత్వ చట్టాలు బలాదూరేనా? ఆక్సిజన్ పెరల్ నిర్మాణాలపై చర్యలకు అధికారులకు అడ్డంకులేమిటి? పేదల డబుల్ బెడ్రూమ్ భూములకే దిక్కులేదా? ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు ఎక్కడ?ఆక్రమణలు నిజమైతే బాధ్యులపై చర్యలేవి? ప్రభుత్వ భూములను కాపాడాల్సిన వారే మౌనం వహిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?సర్వే నంబర్లు 345/1, 345/2, 342ల్లో ఏం జరుగుతోంది? క్షేత్రస్థాయి సర్వేకు రెవెన్యూ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?ప్రభుత్వ భూముల పరిరక్షణ గాలికొదిలేశారా?

ఆక్రమణ ఆరోపణలపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి! అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటి? రాజకీయ ఒత్తిళ్లా.. మరేదైనా కారణమా? సమాధానం చెప్పాల్సింది రెవెన్యూ శాఖే!

కుత్బుల్లాపూర్ మన మాట సిటీ డెస్క్: ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత రెవెన్యూ అధికారులదే కదా! మరి గాజులరామారం పరిధిలో ప్రభుత్వ భూములుగా పేర్కొంటున్న స్థలాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు అందుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? పేదవాడు ప్రభుత్వ స్థలంలో చిన్న గుడిసె వేసుకుంటే క్షణాల్లో జేసీబీలతో కూల్చివేతలు చేపట్టే యంత్రాంగం.. వేల గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందనే ఆరోపణలు వస్తుంటే ఎందుకు మౌనం వహిస్తోంది? రాజకీయ ఒత్తిళ్లా? లేక సంబంధిత సంస్థకు అధికారుల అండదండలు ఉన్నాయా? అన్న ప్రశ్నలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కుత్బుల్లాపూర్ రెవెన్యూ మండల కార్యాలయం పరిధిలోని గాజులరామారం ప్రాంతంలో సర్వే నంబర్ 345/1లో 5 ఎకరాలు, సర్వే నంబర్ 345/2లో 4.7 గుంటల భూమి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, రాజీవ్ స్వగృహ పథకాలకు కేటాయించిన భూమిగా పేర్కొంటున్నారు. ఈ సర్వే నంబర్ల పరిధిలో సుమారు 1,000 గజాల స్థలం ఆక్రమణకు గురవుతూ నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా సర్వే నంబర్ 342 పరిధిలో మరో సుమారు 1,000 గజాల ప్రభుత్వ భూమిని కూడా ఆక్సిజన్ పెరల్ సంస్థ ఆక్రమించి నిర్మాణాలు చేపడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రెండు ప్రాంతాల్లో కలిపి సుమారు 2,000 గజాల భూమి ఆక్రమణకు గురవుతోందన్న ఫిర్యాదులు ఉన్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే లేడా?

ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం పనిచేయాల్సిన రెవెన్యూ అధికారులు ఫిర్యాదులు అందిన తర్వాత క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సర్వే నిర్వహించి, ఆక్రమణలు నిజమైతే నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత లేదా? ప్రభుత్వ భూమి అని తెలిసినా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకున్నారో అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా అధికారులు విధులు నిర్వర్తించలేకపోతున్నారా? లేక ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థకు పరోక్షంగా సహకరిస్తున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇవి కేవలం ఆరోపణలుగానే కాకుండా, ప్రభుత్వ భూముల రక్షణకు సంబంధించిన



తీవ్రమైన ప్రశ్నలుగా మారుతున్నాయి.

పేదోడికో న్యాయం.. సంస్థలకో న్యాయమా?

ఒక పేద కుటుంబం జీవనాధారం కోసం చిన్న గుడిసె వేసుకుంటే ప్రభుత్వ స్థలం అంటూ జేసీబీలతో కూల్చివేతలు చేపట్టే అధికారులు.. వేల గజాల భూమి ఆక్రమణకు గురవుతోందనే ఫిర్యాదులపై ఎందుకు అదే వేగంతో స్పందించడం లేదు? చట్టం అందరికీ సమానమే అయితే చర్యల్లో ఈ వ్యత్యాసం ఎందుకు? ప్రభుత్వ భూముల విషయంలో పేదలకు ఒక న్యాయం, పలుకుబడి ఉన్న సంస్థలకు మరో న్యాయమా?



జిల్లా కలెక్టర్ స్పందించాలి..
సమగ్ర సర్వేకు ఆదేశించాలి!

గాజులరామారం సర్వే నంబర్లు 345/1, 345/2, 342లపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ తక్షణమే దృష్టి సారించాలి. సంబంధిత భూముల ప్రభుత్వ రికార్డులు, కేటాయింపుల వివరాలు పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి. సుమారు 2,000 గజాల భూమిపై వస్తున్న ఆక్రమణ ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చాలి. ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని భూమిని పరిరక్షించాలి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే మౌనంగా ఉంటే.. ప్రజా ఆస్తులకు రక్షణ ఎవరు? ఆక్సిజన్ పెరల్ సంస్థపై వస్తున్న ఆరోపణలపై రెవెన్యూ యంత్రాంగం ఎప్పుడు స్పందిస్తుంది? జిల్లా ఉన్నతాధికారులు ఎప్పుడు క్షేత్రస్థాయిలోకి వస్తారు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

